ప్రజాశక్తి

గురువారం 31 జులై 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

2న వీరాయపాలెంకు సిఎం..

- ‘అన్నదాత సుఖీభవ’ను ప్రారంభించనున్న చంద్రబాబు
- సిఎం బహిరంగ సభకు స్థలాన్ని పరిశీలించిన మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా

సిఎం సభకు స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా

ప్రజాశక్తి-దర్శి

ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి నియోజకవర్గం, వీరాయపాలెంకు రానున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి, కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా, అధికారులతో కలిసి దర్శి, వీరాయపాలెం ప్రాంతాల్లో పర్యటించారు. హెలీ ప్యాడ్ మరియు బహిరంగ సభ స్థల పరిశీలన చేసి.. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ ‘అన్నదాత సుఖీభవ’ రాష్ట్ర కార్యక్రమాన్ని ఆగస్టు 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి నియోజకవర్గం, వీరాయపాలెం గ్రామంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులకు అండగా ఉంటూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటీ నెరవేర్చడం జరుగుతుందని ▶ 2లో

పొదిలి పొగాకు వేలం కేంద్రం నుంచి రైతులు వెనక్కి తీసుకెళ్తున్న బేళ్లు

పొగాకు వేలంలో.. దగా

- వేలం తీరు రోజురోజుకూ అధ్వానం
- ‘లోగ్రేడ్’ బేళ్లు తిరస్కరణ
- తిరస్కరించిన బేళ్లను బయటకొంటున్న వ్యాపారులు
- రైతులను పూర్తిగా వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పొగాకు వేలంలో దగా నడుస్తోంది. నియంత్రణ పూర్తిగా లేకుండా పోయింది. బర్లీ పొగాకును మార్క్‌ఫెడ్‌తో కొనుగోలు చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వర్జీనియా పొగాకు రైతులను పట్టించుకోవడం లేదు. దీంతో వేలంలో వ్యాపారులదే రాజ్యమైంది. ఎంత ధర ఇస్తే అంతకు తెగ నమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటికే నిత్యం 25 నుంచి 30 శాతం బేళ్లను తిరస్కరిస్తున్నారు. వాటిని బయట ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరలకు కొంటున్నారు. ఇంటికి తీసుకుపోలేక ఏదో ఒక ధరకు తిరస్కరించిన బేళ్లను అమ్ముకునే పరిస్థితి తెచ్చారు. వేలం కేంద్రాల్లో ఇదే జరుగుతోంది.

రోజురోజుకూ సగటు ధర పడిపోతోంది. గరిష్ఠధరలో మార్పు లేకపోగా కనిష్ఠ ధరల పలికే బేళ్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. రైతులకు రోజువారీగా వచ్చే సగటు ధర కూడా భారీగా ▶ 2లో

వర్జీనియా పొగాకు కొనుగోలుకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు

వర్జీనియా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు కేటాయించి, ప్రభుత్వ రంగ సంస్థలచే కొనుగోలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు తెలిపారు. కంపెనీల గుత్తాధిపత్యం కారణంగా 45 శాతం బేళ్లు తిరస్కరిస్తున్నారన్నారు. ఇంతకుముందు ఎప్పుడూ ఇంత పెద్దమొత్తంలో తిరస్కరించిన దాఖలాలు లేవని చెప్పారు. పొగాకు బోర్డు అధికారులు, యంత్రాంగం మొత్తం కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ముఖ్యంగా లోగ్రేడ్ పొగాకు ను కొనుగోలు చేస్తేనే రైతులు సంక్షోభంలో నుంచి బయటపడతారని తెలిపారు.

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

- వర్షాకాలం ముగిసే వరకు అధికారులకు సెలవుల్లేవు..
- జిల్లాలోని 67 కిలోమీటర్ల కరకట్ట రక్షణ చర్యలు చేపట్టాలి..
- కలెక్టర్ జె.వెంకట మురళి

మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-కొల్లూరు, బాపట్ల జిల్లా

ప్రకాశం బ్యారేజీకి అధిక సంఖ్యలో వరదనీరు వస్తున్న నేపథ్యంలో జిల్లా పరిధిలోని లంక గ్రామాల్లో వరదల కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులకు తెలిపారు. వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై కలెక్టర్ బుధవారం నాడు కొల్లూరు మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఆయన లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించి, అధికారులకు పలు సూచనలు చేశారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులలో నీటి మట్టం పెరుగుతున్నందువలన, అక్కడి నుండి నీటిని దిగువ ప్రాంతాలకు వదులుతున్నారని ఆయన తెలిపారు. ప్రకాశం బ్యారేజీలో ప్రస్తుతం 87 వేల క్యూసెక్కుల నీరు ఉన్నదని అది ఏ సమయంలోనైనా 3 లక్షలకు వచ్చే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి ఈ ప్రవాహం వల్ల ఎటువంటి ప్రమాదం లేదని అన్నారు. డామ్‌లన్నీ పూర్తిగా నిండి జలకళతో ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం వచ్చి కేవలం 40 రోజులు మాత్రమే గడిచిందని, ఇంకా వర్షాకాలం రెండు నెలలు పైన ఉన్నందున ఏ సమయంలోనైనా వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు పడినట్లయితే ఏ సమయంలోనైనా వరదలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అధికారులకు ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని, అధికారులందరూ ప్రధాన కార్యస్థానంలోనే నివాసం ఉండాలన్నారు. కష్ణానది బాపట్ల జిల్లాలో చిలువూరు లంక దగ్గర ప్రవేశించి రేపల్లెలో లంక వాని దిబ్బ దగ్గర సముద్రంలో కలుస్తుందని ఆయన అన్నారు. జిల్లాలో 67 కిలోమీటర్లు కరకట్ట ▶ 3లో

పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి-అర్ధవీడు : మండల పరిధిలోని మాగుటూరులో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన -2025 ద్వారా ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగులో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎఒ శివగంగప్రసాద్ వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, విత్తన సరఫరా గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఎఒ ఎ. శైలజ మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం, వరి, కంది,మినుము, మిరప సాగు సాగులో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విఎఎ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు జయంతి, జడ్‌పిఎన్‌ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వనరుల కేంద్రం ఎఒ

కంభంరూరల్ : మండల పరిధి లోని చిన్న కంభం గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు కె.రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన- 2025 పథకంలో భాగంగా పంటల సాగులో యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మహమ్మద్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ వరి, కంది,మినుము, పత్తి సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో విఎఎ ప్రతాప్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

2న వీరాయపాలెంకు సిఎం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి వెంట సిఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, పశు సంవర్థక శాఖ జేడీ రవి కుమార్, విద్యుత్ శాఖ ఎస్‌ఈ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు మండల పార్టీ మారెళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వేలంలో దగా

(మొదటిపేజీ తరువాయి)

తగ్గుదల కనిపిస్తోంది. అంటే వేలం ముగిసే నాటికి రైతులు మరింత నష్టపోను న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి గా పొగాకు రైతులను వదిలేశాయి. వేలంలో పోటీ లేనందున వ్యాపారుల ఇష్టారాజ్యమైంది.నిత్యం 30శాతం బేళ్లను వెనక్కుపంపుతుంటే వ్యాపారు లపై ఎటువంటి చర్యలూ లేవు. ఇండెంట్లు ఇచ్చి పండించాక ఎందుకు కొనుగోలు చేయరని ప్రశ్నించే పరిస్థితిలో ప్రభుత్వం కనిపించడం లేదు. మరో వైపు సిగరెట్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వాటి ధరలు తగ్గడం లేదు. విదేశాల నుంచి సిగరెట్లను యథేచ్ఛగా దిగుమతి చేసుకునేలా నియంత్రణ ఎత్తేశారు. ఇక్కడ పొగాకు రైతులను మాత్రం దగా చేస్తున్నారు. బుధవారం నాటి వేలం తీరు చూస్తే రెండు రీజియన్ల పరిధిలో 8275 బేళ్లు రాగా 6113 బేళ్లను కొన్నారు. 2162 బేళ్లను తిరస్కరించారు. ఇవి రోజురోజుకూ పెరుగుతున్నాయి. మొదట్లో తిరస్కరణ పది శాతం లోపే ఉంది. రానురానూ పెరిగింది. బుధవారం నాడు ఎస్‌ఎల్‌ఎస్‌లో 28.45 శాతం బేళ్లను వెనక్కు పంపారు. ఎస్‌బీఎస్‌లో 24.08 శాతం బేళ్లను తిరస్కరించారు. ఇక గరిష్ట ధర రూ.281 ఉంది. కనిష్ట ధర రూ.150కు తెచ్చారు. ఇప్పటివరకూ సగటు ధరలు చూస్తే ఎల్‌ఎస్‌ఎస్‌లో రూ.240.90కు పడిపోయింది. ఎబిఎస్‌లో రూ.239.32కు దిగజారింది. రానురాను ఇంకా పడిపోనుంది. కొనుగోళ్లు ముగిసే నాటికి ఎంతకు పడిపోతుందో చూడాలి. గరిష్ట ధరకూ, సగటు ధరకూ వ్యత్యాసం రూ.40 ఉంది.

ఈ తేడా ఎంత ఎక్కువగా ఉంటే అంత నష్టపోయినట్లే. మార్కెట్ గరిష్ట ధర ఎంత ఉందనేదీ చూస్తారు. కనిష్ట ధరలు పలికే బేళ్ల సంఖ్య పెరుగుతూ వుంటుంది. దీని వల్ల సగటు ధర పడిపోతుంది. ఫలితంగా రైతులకు నష్టం వస్తుంది. వేలంలో ఇప్పటికైనా పోటీని పెంచాలి. ప్రభుత్వ రంగ సంస్థలు వస్తే తప్ప రైతులకు గిట్టుబాటు ధర వచ్చే ప్రసక్తే కనిపించడం లేదు. ఇక మంత్రులు, ఎమ్మెల్యేలు పొగాకు రైతులను పూర్తిగా వదిలేశారు. మొదట్లో వేలం కేంద్రాలను సందర్శించి ఆదుకుంటామని హామీలిచ్చారు. ఆచరణలో ఎక్కడా కనిపించలేదు. రైతుసంఘాలు నిత్యం ఈ సమస్యపై పోరాడుతున్నాయి. రైతుసంఘాల నేతలు మంత్రి స్వామిని కలిసి కూడా వినతిపత్రాలు ఇచ్చారు. ఇక పొదిలిలో ప్రతిపక్ష నేత జగన్ పర్యటన తర్వాత కేసుల దెబ్బకు ఆ పార్టీ కూడా ఇప్పుడు పొగాకు రైతులను వదిలేసింది. వేలం కేంద్రాలకు వెళ్లడానికి జంకుతున్నారు. అంతిమంగా పొగాకు రైతులు వ్యాపారుల చేతిలో చిక్కుకుని విలవిల్లాడే పరిస్థితి వచ్చింది. రాజకీయాలతో రైతుల మధ్య కూడా ఐక్యత లేకుండా చేస్తున్నారు. గతంలో ధరల కోసం రోడ్లెక్కి పోరాడిన రైతులు ఇప్పుడా పరిస్థితిలో కనిపించడం లేదు. పార్టీపరంగా వేలం కేంద్రాల్లో రాజకీయాలు నడుపుతున్నారు. వీటికి కూడా రైతులు ముందు స్వస్తి చెప్పాలి. రైతుల తరుపున పోరాడే చరిత్ర ఉన్న రైతుసంఘం నేతల సలహాలు, అండదండలు తీసుకోవాలి. ధరల కోసం వ్యాపారులను నిలదీయాలి. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుంది. గత అనుభవాలను కూడా రైతులు మననంచేసుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా వేలంపై దృష్టి సారించాల్సి ఉంది.

మిర్చి ఫ్యాక్టరీని మూయించిన గ్రామస్తులు

ప్రజాశక్తి- మేదరమెట్ల

మేదరమెట్ల గ్రామంలోని సింథైట్ మిర్చి ఫ్యాక్టరీని గ్రామస్తులు బుధవారం మూయించారు. గత 20 రోజుల మిర్చి కారు ఎక్కువగా వస్తుందని, అది రాకుండా చర్యలు తీసుకోవాలని ఫ్యాక్టరీ నిర్వాహకులను లిఖిత పూర్వకంగా గ్రామస్తులు కోరారు. ఆ సమయంలో కారు రాకుండా చూస్తామని యాజమాన్యం హామీ ఇచ్చారు. ఆ తర్వాత దాని గురించి పట్టించుకోలేదు. ఈ క్రమంలో వారం రోజుల నుంచి కారు ఎక్కువ రావడంతో ఆగ్రహించిన గ్రామస్తులు ఫ్యాక్టరీ వద్దకు వెళ్లి మూయించారు.

PASSPORT LOST

Passport was lost in bike, I was travelling from My office D.Mart to my residency on 22-07-2025.at Kammapalem, Ongole, bearing number is **X6740168** issued on the name of **KORRAPATI SUMA PRIYA D/O. ANJANEYULU,** R/o. D.No.27-45-318, Near Kalikamatha Temple, Kammapalem, Ongole, Prakasam District, A.P. If anyone find it, please inform at the following Cell.No.**7981965772.**

LOST

I,G BALAJI ANIL S/O G.VENKATESWARLU resident at Plot 167, Industrial Growth center, Ongole. A.P.I have lost my plot link Documents bearing Doc. No.-7402/2010,516/2009 and 515/2009. While I was at Medara metla bus depot. Anyone found please inform at the above address.**Cell.9573179781**

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 78/2020

అద్దంకి తిరుపతమ్మ ....వాది

వర్సెస్

దగ్గుబాటి వెంకయ్య ఇతరులు ... ప్రతివాదులు

To

D2) దగ్గుపాటి శ్రీను, తండ్రి వెంకయ్య, బిట్రగుంట గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో రెండో ప్రతివాది వైన నీకు శ్రీకోర్టువారు అనేక పర్యాయములు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండట చేత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 07-08-2025నకు వాయిదా వేసియున్నారు ఆరోజు ఉదయం 10.30గం మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఉడుతా రవికుమార్
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు

IA No : 289/2025
IA No : 290/2025
IA No : 291/2025 in
FD పిటిషన్ నెం.463/2002
O.S. No:67/1992

దేవరంపాటి వినోద్ కుమార్ మరియు ఒకరు .....పిటిషనర్లు

మరియు

దేవరంపాటి వెంకయ్య మరియు వగైరాలు ... రెస్పాండెంట్లు

To

R7) కల్లగుంట లక్ష్మీ ప్రసన్న, తండ్రి వెంకటేశ్వర్లు , డోర్ నెం 4-318,సత్యనారాయణపురం, దిబ్బల రోడ్డు, అశ్విని పిల్లల వైద్యశాల దగ్గం , ఒంగోలు.

పై తెలిపిన ఫైనల్ డిక్రి పిటిషన్ నందు రెండో ప్రతివాది అయిన దేవరంపాటి వెంకటేశ్వర్లు మరణించినందున దరిమీలా అతని కుమార్తె అయినా మిమ్ములను ప్రతివాదులుగా చేర్చుట కొరకు పై తెలిపిన పిటిషన్ లను దాఖలు పరచగా, గౌరవ కోర్టు వారు మీకు నోటిసులు పంపిననూ మీకు ముట్టనందున మీకు నోటీసును పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయవలసిందిగా కోర్టు వారు ఆదేశించుచూ తేదీ11-08-2025కు వాయిదా వేసియున్నరు కావున మీరు సదరు తేదీన ఉదయం 10.30గంటలకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలయను లేనియెడల. మీ పరోక్షమున పిటిషన్లను తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శిరిగిరి సరళ
పిటిషనర్ల తరపు న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 650/2023

పందనబోయిన సుబ్బ లక్ష్మమ్మ ..వాది

వర్సస్

కొమ్మునూరి దేవసహాయం ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

కొమ్మునూరి దేవసహాయం తండ్రి కె.లక్ష్మయ్య, వయస్సు సుమారు 52 సం. లు, హిందూ, కూరగాయల వ్యాపారం, సంజీవరాయునిపేట గ్రామం,గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ01-08-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్ష మందు సదరు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 29-07-2025

ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు,ప్రకాశం జిల్లా.

CHANGE OF NAME

I, CHENNAREDDY NARASIMHA RAO (Old Name)S/o. NARASAIAH, Residing at Door No.1-68, Kuchipudi Village, Marripudi Mandal, Prakasam District, Andhra Pradesh-523240. I have change my name as **CHENNAREDDY BALA NARASIMHA REDDY (New Name) S/o. NARASAIAH** Hence after my name known as **CHENNAREDDY BALA NARASIMHA REDDY (New Name) S/o. NARASAIAH** will be applicable for all purpose

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.A. 397/24 in E.P. No. 167/2022 in O.S. No. 345/2011

బిట్వీన్

నూతక్కి చంద్రశేఖరరావు ... డిహెచ్‌ఆర్

ఎదిరి

చావలి మరియమ్మ .... జెడిఆర్

టు :

జెడిఆర్ : చావలి మరియమ్మ, భర్త : చావలి అమరయ్య, హిందు, 62 సం॥లు, చావలి, వేమూరు మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు ఇ.ఎ.లో మీరు కోర్టువారు పంపిన నోటీసులు, రిజిస్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపించవలసినదిగా పై కోర్టువారు ఆర్డర్ వేస్తూ ది. 6-8-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల సదరు ఇ.ఎ.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది : 6-8-2025

సోలా శంకర్,
న్యాయవాది, తెనాలి.

Before The Honourable Deputy Registrar Of Chits at Tirupati
(Application for reference of a Dispute)
Dispute No. 108 of 2024

Vajrankura Chit Funds Pvt.Ltd., Naidupet Branch, represented by its Legal Officer, Md.Gouse Mohiuddin, Being authorized person. ... Disputant.

Versus

1. Mr. **Sreeram Prasad** and 3 Others ... Opponents.

Notice

To,
Opp-3. Mr. **Bakka Krishna Reddy,**
S/o **Koti Reddy,** Occ: S.I., Platoon-14,
R/o Police Quaters, Ongole, Prkasam Dt.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, తిరుపతి వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసు నిమిత్తం **తే23-08-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, తిరుపతి వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.నవకోటి,
బి.రాజ్యలక్ష్మి,
అడ్వకేట్స్
డోర్ నెం.25/3/2, కె.బి.ఆర్. మాల్, 2వ ఫ్లోర్, పద్మావతి సెంటర్, పొదలకూరు రోడ్డు, నెల్లూరు టౌన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

IN THE COURT THE HON'BLE CHIEF JUDGE:CITY CIVIL COURT: AT:HYDERABAD:
O.P.NO.. 317 OF 2025

BETWEEN:
D.Pushpalatha ...**PETITIONER**

AND

A. Ravi & others ...**RESPONDENTS**

R-2 Kommu Chinna Jyothi D/o Ramesh, R/o 3-72B, Davagudur, Jarugumalli, Prakasham District, A.P.

PUBLIC NOTICE

The Petitioner had filed the above M.V.O.P. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above M.V.O.P and the matter is posted to 04.09.2025 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

(BY ORDER OF THE COURT)

N. PANDAIAH,
ADVOCATE,
 # Flat. No. 102, Sridurga Residency,
H.No. 2-2-1165/C, Tilak Nagar, Hydrabad.

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

టంగుటూరులో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరులోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో సుమారు 400 గృహాలను పోలీసులు బుధవారం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో ఉన్న వ్యక్తులు యొక్క వివరాలు అన్ని సరిచూసుకొని అనుమానాస్పదంగా ఉన్న వస్తువులు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 25 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య, 9 మంది ఎస్ఐలు, 72 మంది సిబ్బందితో కలిసి కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రజలకు ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు రోడ్డు ప్రమాదాలపై, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలు పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మీ విలువైన వస్తువులు లాకర్లు లో దాచుకోవాలని మీరు ఊరికి వెళ్లే సందర్భంలో స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు.

గుంతలు పూడ్చిన దృశ్యం

గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని జియో కేబుల్ కోసం వేసిన గుంటలను పూడ్చివేయటం జరిగింది. బుధవారం నాడు ప్రజాశక్తిలో వచ్చిన "గుంటలు తవ్వారు... పూడ్చడం మరిచారు.." అనే వార్తపై స్పందించిన పంచాయతీ అధికారులు జియో కేబుల్ నిర్వాహకులకు సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని సూచించారు. దేవిసీ ఫుడ్స్ నుంచి కేఆర్ టైర్స్ వెంకటేశ్వర కాలనీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుంచి కలికివాయ రోడ్డు వరకు జియో కేబుల్ నిర్వాహకులు వేసిన గుంటలను పూడ్చివేయటం జరిగింది. దీంతో ఆ ప్రాంతంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి ఎంపీపీ బి.విజయ అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులను ఎంపీటీసీలను అధికారులు కలుపుకొని పోవాలని కోరారు. ఎంపీడీఓ డి.సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అందరూ పాటు పడాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని పనుల వివరాలు వెల్లడించారు. తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆధార్ కార్డులలో తప్పులు దొర్లిన వారు వెంటనే సరి చేయించుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అర్హులకు 3 సెంట్ల చొప్పున స్థలాలు ఇస్తామన్నారు. ఎంఈఓ డి.వెంకరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులు అందజేశామన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి దుంపా రమణమ్మ, ఏఓ పావని, ఏఈలు వీరాంజనేయులు, మధుసూదనరావు, కరీముల్లా

మాట్లాడుతున్న ఎంపిపి విజయ

భాషా, రమణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ రమణమ్మ, మండల పరిషత్ కార్యాలయం ఏఓ శారద, హౌసింగ్ ఏఈ సాయి కిరణ్ రాజు, పశువైద్యాధికారి అనూరాధ, వెలుగు ఏపిఎం టీ బాబురావు, ఏపీవో వాసంతి, వైద్య ఆరోగ్యశాఖ ప్రతినిధి శేషారావు, అంగన్వాడీ సూపర్వైజర్ సావిత్రి, వైస్ ఎంపీపీ మండవ సులోచన, ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రావు, టీ సుజాత, ఎల్ నాగేశ్వరరావు, కె.సుబ్బారావు, సర్పంచులు దర్శి నాగమణి, బొడ్డు రామారావు, జాగర్లమూడి గౌతమి, ఎన్.మల్లయ్య, ఎం.రామానాయుడు ఈ విజయలక్ష్మి, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థిని దత్తత తీసుకొని..

మానవత్వం చాటుకున్న 'మండవ'

ప్రజాశక్తి-చీమకుర్తి

తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలిన ఓ విద్యార్థిని దత్తత తీసుకొని అన్నీ తానై చూసుకుంటానని ముందుకు వచ్చారు మండవ మురళీకృష్ణ. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామానికి చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న పేద విద్యార్థి చల్లా మధు లోకేష్ తన తల్లిదండ్రులను కోల్పోయాడు. లోకేష్ బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ పెద్ద మనసుతో లోకేష్ను దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు సేవా సంఘం సభ్యులను కూడా ఒప్పించి ఆ పేద విద్యార్థికి భవిష్యత్తును కల్పించడానికి ముందుకు వచ్చారు. చీమకుర్తిలోని సిపిఎస్ పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి ఆ పాఠశాలలో లోకేష్ను తొమ్మిదో తరగతిలో ఉచితంగా చేర్చుకునే విధంగా ఒప్పించారు. బుధవారం లోకేష్ను సిపిఎస్ పాఠశాలలో చేర్చారు. ఈ సందర్భంగా

లోకేష్ను పాఠశాలలో చేరుస్తున్న సంఘం నాయకులు

మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ లోకేష్ చదువు బాధ్యతను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ బంధువులు మండవ మురళీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమ్మ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, ఐ కేర్ డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కరిచేటి చంద్రశేఖర్, అంగలకుర్తి నరసింహారావు, గోగినేని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టైరు పేలి.. డివైడర్ని ఢీకొట్టిన కారు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న కారు టైరు పేలడంతో ఒక్కసారిగా అదుపు తప్పి డివైడర్ని ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. విజయవాడలోని అటుల్ ఆటో కంపెనీకి చెందిన సేల్స్ మేనేజర్లు రామారావు, శ్రీధర్ విధినిర్వహణలో భాగంగా తిరుపతి క్యాంపుకు వెళ్లి తిరిగి విజయవాడ వెళుతుండగా మార్టూరు పట్టణంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన వర్షం పడుతుండగా టైరు ఒక్కసారిగా పేలడంతో కారు అదుపు తప్పింది. ఈ క్రమంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న రెండు ఇనుప గ్రిల్స్ని కారు బలంగా ఢీకొట్టి నిలిచిపోయింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సేల్స్ మేనేజర్ రామారావు గాయపడ్డారు. మరో మేనేజర్ శ్రీధర్ ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో క్షేమంగా బయటపడ్డారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు కారు లోంచి ఇద్దరు వ్యక్తులను బయటకు తీసి స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో జాతీయ రహదారిపై ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

నాగరాజు మృతదేహం

శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామంలో చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. కందుకూరు మండలం ఓగురుకు చెందిన ఏపూరి నాగరాజు (28) ఊళ్లపాలెంలో చిన్నతనం నుంచి తన తల్లితో నివాసం ఉంటున్నాడు. 7వ తరగతి వరకు చదువుకొని, ట్రాక్టర్ డ్రైవర్గా పని చేస్తున్నాడు. నాగరాజు రెండు సంవత్సరాల నుంచి అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అనారోగ్యంతో మానసిక స్థితి సరిగా లేక చనిపోవాలనే ఉద్దేశంతో బుధవారం తెల్లవారు జామున 5 గంటలకు బహిర్భూమికి అని చెప్పి వెళ్లి గ్రామంలో కాపు గారి దిబ్బ వద్ద వేప చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడి తల్లి రిపోర్ట్ మేరకు శింగరాయకొండ ఎస్సై బి.మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలోని సముద్రం తీరం వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై బి.సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలి వయస్సు సుమారుగా 30 సంవత్సరాలు ఉండవచ్చని, ఎత్తు 5.2 అంగుళాలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 9121102126, 9121102124 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సీజ్ చేసిన వాహనాల వేలం

ప్రజాశక్తి-దర్శి

సీజ్ చేసిన మోటార్ సైకిళ్లకు వేలం నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఎక్సైజ్ కార్యాలయం వద్ద వివిధ కేసుల్లో పట్టుకున్న మూడు బైకులను జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ ఆయేషా బేగం ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఒక వాహనమును రూ.26,500కు షేక్ మౌలాలి, మరొక ద్విచక్ర వాహనమును పేరం నాగార్జున్ రెడ్డి రూ.14 వేలకు దక్కించుకున్నారు. మూడో వాహనాన్ని ఎవరూ పాడక పోవడంతో ఆగస్టు 8వ తేదీన మళ్లీ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. 352 మద్యం బాటిళ్లను ధ్వంసం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న నగదుతో పోలీసులు

అక్రమంగా తరలిస్తున్న నగదు స్వాధీనం

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు టోల్ప్లాజా వద్ద బస్సులో అక్రమంగా తరలి స్తున్న రూ.49.45 లక్షల నగదును ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఎపిఎస్ఆర్టీసీ ఎపి16జడ్0513 నంబరు గల సూపర్ లగ్జరీ బస్సు విజ యవాడ నుంచి నెల్లూరు వెళ్తోంది. ఎస్పీ సూచనల మేరకు ఎన్ఫోర్స్మెంట్ బృందం టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీలలో బస్సులని నగదును గుర్తించి తాడేపల్లికి చెందిన మణికంఠను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. తదుపరి చర్యలు నిమిత్తం టంగుటూరు పోలీ సులకు అప్పగించారు. రైడ్లో పాల్గొన్న ఎన్ఫోర్స్మెంట్ టీమ్ ఎతయస్ జనార్దనరావు, ఆర్.నరహరిరావు, రామారావు, యస్ఐ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజాశక్తి-పామూరు : మానవ అక్రమ రవాణా అరికట్టాలని ఎంఈఓ జి.కరుణ కుమారి అన్నారు. బుధవారం ప్రపంచ మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం హై స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆర్థిక ప్రయోజనాల కోసం మనుషులను అంగడి సరుకులుగా మార్చి క్రయ విక్రయాలు జరపడాన్ని అడ్డుకోవాలన్నారు. దీనికి వ్యతిరేకంగా ఏటా జూలై 30న ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజలను చైతన్య పరచాలన్నారు. అనంతరం హై స్కూల్ విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు.

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉందని తెలిపారు. ఈ కరకట్ట కు గత సంవత్సరం 11 లక్షల 43 వేల క్యూసెక్కుల వరద నీరు రావడం వల్ల లంక గ్రామాలన్నీ నీటమునిగాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకొని ఒక్క ప్రాణం నష్టం కూడా జరగకుండా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు. జిల్లాలో విస్తరించిన 67 కిలోమీటర్ల కరకట్టపై ప్రతి 2 కిలోమీటర్లకు ఒక ఇంజనీర్, గ్రామ సచివాలయ సిబ్బంది, పోలీస సిబ్బందికి విధులు కేటాయించాలని రెవెన్యూ డివిజన్ అధికారికి ఆయన సూచనలు చేశారు. ఈ సిబ్బంది వారికి కేటాయించిన 2 కిలోమీటర్ల కరకట్ట పై పర్యవేక్షిస్తూ, కరకట్ట ఎక్కడ బలహీనంగా ఉందో గుర్తించి అధికారులకు తెలియజేయాలన్నారు. బలహీనంగా ఉన్న కరకట్టను బలోపేతం చేయడానికి రిజర్వ్ కన్జర్వేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రేపల్లె డివిజన్లో లంక గ్రామాల్లో 30 నివాస ప్రాంతాలు ఉన్నాయని, అందులో 30 వేల మంది ప్రజల నివసిస్తున్నారని, 9 వేల కుటుంబాలు ఉన్నాయని అన్నారు. ముందుగా రిలీఫ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. కరకట్ట దగ్గరలో నివసించే ప్రజల్లో చిన్నపిల్లలు, పెద్దవాళ్ళు, రోగులు, గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారో ఆ లెక్కల ప్రకారం వారిని రిలీఫ్ సెంటర్లో ఎంతమంది ఉంచాలో ముందుగా వాటి లెక్కలను సిద్ధం చేయాలన్నారు. రిలీఫ్ కేంద్రాలలో మంచినీటి వసతి, అక్కడ వారికి కావలసిన వసతులను సిద్ధం చేయాలన్నారు. వారిని రిలీఫ్ కేంద్రాలకు తీసుకొని వెళ్ళటానికి రవాణా సౌకర్యాలను కూడా ముందుగా చూడాలన్నారు. రిలీఫ్ సెంటర్లో ఒక మండల అధికారి, సచివాలయ సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కరకట్ట పరిసర ప్రాంతాల్లో నివసించే వారికి ఆహార పదార్థాలు అందించేందుకు ప్రతి 30 మందికి ఒక చిన్న బోటు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజలకు వరదల గురించి తెలియజేసే వారికి అవగాహన కల్పించాలని రెవెన్యూ డివిజన్ అధికారికి ఆయన సూచనలు జారీ చేశారు. మొదటి ప్రమాద హెచ్చరిక వెలుబడిన వెంటనే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని పిలిపించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్డీవోకు సూచించారు. ప్రతి లంక గ్రామంలో 25 మంది జిఎస్డబ్ల్యూ సిబ్బంది, 10 మంది పోలీసులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు ఏ సమయంలో వచ్చిన ఎటువంటి ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా గత వరదల అనుభవాలను దష్టిలో ఉంచుకొని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ఎక్కడైనా ఏ పొరపాటు జరిగినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరదల అనంతరం తీసుకోవలసిన చర్యలు గురించి కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండల సర్పంచులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అమీర్ భాష, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, రేపల్లె ఎమ్మార్వో శ్రీనివాసరావు, కొల్లూరు ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, భట్టిప్రోలు ఎమ్మార్వో శ్రీనివాసరావు, రేపల్లె డివిజన్ ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఇరిగేషన్ శాఖ ఈఈ లు, డిఈ లు, ఎఈ లు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే కార్మికుల విజయం

సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్ బాబురావు

ప్రజాశక్తి - చీరాల

నెల్లూరు నగర పాలక సంస్థలో పారిశుద్ధ్య పనులు ప్రైవేటు కాంట్రాక్టుకు అప్పగించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా గత 14 రోజులుగా నిరవధిక సమ్మెకు దిగిన మున్సిపల్ కార్మికులు ఐక్య పోరాటంతోనే విజయం సాధించారని సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్ బాబురావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో విజయోత్సవం బుధవారం నిర్వహించారు. కార్మికుల సమ్మెతో ప్రభుత్వం ముందు దిగివచ్చి, ప్రయోగాత్మకంగా చేపట్టిన టెండర్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని అన్నారు. ఈ విషయాన్ని అక్కడి శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వెల్లడించారని అన్నారు. కార్మికులు గత 15 రోజులుగా విధులు బహిష్కరించి ధైర్యంగా ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. పోరాటంలో లాఠీచార్జీలు, అరెస్టులు, అధికారుల బెదిరింపులు, ప్రభుత్వ ఒత్తిడులు తట్టుకుని తమ హక్కుల కోసం నిలబడ్డారని అన్నారు. ఈ విజయం కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఐక్యతతోనే విజయం సాధించే మార్గం అన్నారు. అందుకు నెల్లూరు కార్మికులు నిదర్శనమని ప్రశంసించారు. కార్మికుల సమస్య పరిష్కారానికి నడుం కట్టిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, కమిషనర్ నందన్, మంత్రి నారాయణకు ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిమటా వీరాస్వామి, గుంటగాని ఇమ్మానుయేలు, యేండ్లూరి సింగయ్య, క్రాంతి, సాగర్, కోటేశ్వరమ్మ, బడుగు కుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి

ప్రజాశక్తి - కారంచేడు

విద్యుత్తు ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించడం ఆపాలని మండలంలోని స్వర్ణ గ్రామంలో ప్రజా వేదిక ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఇందన సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణలు ఉపసంహరించాలని ఆగస్టు 5న విద్యుత్ ఎఇ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు హాజరుకావాలని కోరారు. రాబోయే కాలంలో రోజు రోజుకీ, గంటకు కరెంటు కొనుక్కునే దుస్థితి దాపురించే పరిస్థితి ఉందని అన్నారు. ఇబ్బడి, ముబ్బడిగా పెరుగుతున్న కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామం కౌలు రైతు సంఘం నాయకులు ఏడుకొండలు, ద్రాక్షారం శ్రీను, హనుమంతరావు, నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పి కొండయ్య పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం సరోజిని

జాతీయ స్థాయిలో సత్తా చాటిన బాలికలు

ప్రజాశక్తి - వేటపాలెం

ఈనెల 25 నుండి 27 వరకు విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి థైక్వాండో ఓపెన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక బాలికోన్నత పాఠశాల్లో చదువుతున్న అక్కాచెల్లెల్లు యార్లగడ్డ లక్ష్మీ ప్రియ, లాస్య ప్రియ పాల్గొని కాంస్య, రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థన సమయంలో హెచ్‌ఎం దేవరకొండ సరోజిని, వ్యాయామ ఉపాధ్యాయులు జె దేవబిక్షం, జె శ్రావణి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎపిఒ లక్ష్మి

ఉపాధి పనుల మొబలైజేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని బోస్‌నగర్ కాలనీవాసులకు జాబ్ కార్డ్స్ గ్రూప్ ఏర్పాటు, ఉపాధి పనుల మొబలైజేషన్ గురించి స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం అవగాహన కల్పించారు. ఎపిఒ లక్ష్మి ఉపాధి కూలీలు, సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో ఎఫ్ఎ పాల్గొన్నారు.

వెల్లటూరు ఛానల్‌పై అక్విడెక్టు.. 1న ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక బిఎం డ్రెన్‌పై వెల్లటూరు ఛానల్‌కు నిర్మించిన అక్విడెక్టును ఆగస్టు 1న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు భట్టిప్రోలు నీటి సంఘం అధ్యక్షులు వై కరుణ శ్రీనివాసరావు తెలిపారు.

వై శ్రీనివాసరావు

పొగాకు చెక్కులు వెనక్కి పంపొద్దు

రైతు సంఘం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - అద్దంకి

రాష్ట్ర ప్రభుత్వం నల్లబర్లి పొగాకు కొనుగోలు చేయటం సంతోషంగా ఉందని, అయితే మంచి పొగాకును కూడా తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని రైతు సంఘం నాయకులు రాయిని వినోద్ అన్నారు. అద్దంకి మార్కెట్ యార్డులో పొగాకు కొనుగోలును రైతు నాయకులు తలపనేని రామారావుతో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. పొగాకు కొనుగోలు గురించి రైతులతో మాట్లాడారు. సిఆర్ పేరుతో పొగాకు కొనుగోలు చేయకుండా వెనక్కి పంపిస్తున్నారని రైతులు వారి దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ ఏడాది రైతులు కంపెనీలను నమ్మి పొలాలు కౌలుకు తీసుకొని పొగాకు సాగు చేశారని అన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలో కొనుగోలు చేయాల్సిన పొగాకు జూలై నెలలో అతి తక్కువ ధరకు వ్యాపార రూపంలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మండిపడ్డారు. నల్లబర్లి పొగాకు రూ.12 వేలు, రూ.9వేలు చొప్పున కొనుగోలు చేసి పనికిరాని పొగాకు రూ.6 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

గుంటూరు కొనుగోలు కేంద్రం ఎఎంపరిశీలన

ప్రభుత్వం రైతుల వద్ద నల్లబర్లి పొగాకు కొనుగోలు చేయడానికి దాదాపు నియోజకవర్గ స్థాయిలో పదుల సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిందని పొగాకు బోర్డ్ అసిస్టెంట్ మేనేజర్ సుబ్రమణ్యం అన్నారు. పట్టణంలోని అద్దంకి మార్కెట్ యార్డు ఆవరణలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. నాణ్యమైన పొగాకు మంచి ధర పలుకుతుందని, జాగ్రత్తలు వహించి కొనుగోలు కేంద్రానికి చెక్కులు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక జెడ్‌పి బాలికోన్నత పాఠశాల్లో ఈ ఏడాది 150 మందికి పైగా 10వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు, అవ్వారు సుజాత, వి జయంతి ఉచితంగా స్టడీ మెటీరియల్ హెచ్‌ఎం దేవరకొండ సరోజిని ద్వారా బుధవారం అందించారు. చదువుల్లో వెనకబడిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యా శాఖ రూపొందించిన 'బ్లూప్రింట్' ఆధారంగా తయారు చేసిన స్టడీ మెటీరియల్ ఇప్పటినుంచే ప్రణాళికా బద్ధంగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని అన్నారు. సులభంగా, సరళంగా అందరికీ అర్థమయ్యేటట్లు తక్కువ సమయంలో మంచి మెటీరియల్ తయారు చేసి వల్లాడు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మరియాల శివశంకర్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

చైర్మన్ సాంబశివరావుకు ఘన సత్కారం

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మించాల సాంబశివరావును గడియార స్థంభం సెంటర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో చైర్మన్ ఛాంబర్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో బుధవారం సత్కరించారు. చీరాల అనగానే అందరికి గుర్తుకు వచ్చేది గడియార స్థంభమని, ఆ పేరుతోనే అక్కడ గడియారం స్థంభం సెంటర్ ఏర్పడిందని అన్నారు. అయితే అనివార్య కారణాలతో దాన్ని తొలగించగా ప్రస్తుతం గడియార స్థంభం లేకపోవడంతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. కావున నూతన గడియార స్థంభం నిర్మాణంకు కృషి చేసి పట్టణ ప్రజల చిరకాల కోరిక తీర్చి అందరి మన్ననలు పొందాలని కోరారు. పట్టణంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మించాల సాంబశివరావు మాట్లాడుతూ నగర అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సేవ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానని అన్నారు. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో గడియార స్థంభం సెంటర్ ఫ్రెండ్స్ గడ్డం శ్రీనివాసరావు, వడ్డమూడి ఆదినారాయణ, పులి నారాయణ, భూషణం, కాకి జాన్, దాసు పాల్గొన్నారు.

చైర్మన్ సాంబశివరావును సత్కరిస్తున్న ఫ్రెండ్స్

పౌష్టికాహార కిట్లు అందిస్తున్న డాక్టర్ సిద్ధార్థ

క్షయ బాధితులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

క్షయ వ్యాధిగ్రస్తులు నిర్దేశిత కాలపరిమితి వరకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని స్థానిక ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ అన్నారు. వైద్యశాల్లో వైద్య ఆరోగ్య శాఖలో భాగమైన క్షయ వ్యాధి నివారణ యూనిట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారుల సూచనల మేరకు సమయానికి మందులు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. జిల్లాలో 1056 క్షయ వ్యాధి గ్రస్తులకు రెండు నెల్లకు సరిపడ 11 రకాల పౌష్టిక ఆహార కిట్ల ఏర్పాటుకు అవసరమైన సూచనలు చేసిన కలెక్టర్ జె వెంకట మురళికి ధన్యవాదాలు తెలిపారు. ఎవరికైనాక్షయ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సొంత వైద్యంతో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పౌష్టికాహారం డాక్టర్ల నిర్దేశించినంత కాలం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ ప్రవుల్ల, డియర్ టిబి సూపర్వైజర్ దీప్తి, పబ్లిక్ ప్రైవేట్ మేనేజర్ కార్తిక్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ మేరీ, టిబి హెల్త్ విజిటర్ ధనుంజయ్, భవ్య ఫీల్డ్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఎన్‌టిఈపి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - అద్దంకి

మనుష్యుల అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా రాజీవ్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం నిర్వహించారు. హెచ్‌ఎం రామయ్య అధ్యక్షత వహించగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై శ్రీనివాసరావు, న్యాయవాదులు టి మారతా శ్రీను, ఎస్‌కెం రఫీ మాట్లాడారు. పరిచయం లేని వ్యక్తులు ఇచ్చే ఆహార పదార్థాలు తీసుకోవద్దని అన్నారు. వాళ్లు చెప్పే మాయ మాటలు విని వాళ్ళ ఇళ్లకు, వారి వెంట ఎక్కడికీ వెళ్ళవద్దని అన్నారు. పిల్లల తల్లిదండ్రులకు ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే మండల న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించాలని అన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.

మాట్లాడుతున్న న్యాయవాది వై శ్రీనివాసరావు

ప్రజాశక్తి
5
గురువారం 31 జులై 2025

రికార్డులు పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

సచివాలయాల్లో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు బుధవారం నాడు పేర్నమిట్ట, అన్నవరప్పాడు సచివాలయాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో సచివాలయాల్లో లేని సెక్రటరీలకు మెమో ఇవ్వాలని సంబంధిత గుమాస్తాకు ఆదేశాలిచ్చారు. సచివాలయం విధులలో ఉండి హాజరు పట్టికలో సంతకం చేయనందుకు అన్నవరప్పాడు ఎడ్యుకేషన్ సెక్రటరీని మందలించారు. పేర్నమిట్ట సచివాలయ హెల్త్ సెక్రటరీ మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయకుండా ఔట్‌డోర్‌కు వెళ్లినందుకు షోకాజ్ ఇవ్వాలని ఆదేశాలిచ్చారు. అనంతరం సచివాలయం పరిధిలో జరిగిన పి4 సర్వే, దానిలో బంగారు కుటుంబాలు ఎన్ని ఉన్నాయి.. ఎంత మంది మార్గదర్శులు.? ఎన్ని కుటుంబాలు దత్తత తీసుకున్నారు? తదితర వివరాలను సెక్రటరీల నుంచి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లు

'సూర్య ఘర్'పై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని డిఆర్‌డిఎ ఆఫీసర్స్, సిబ్బందికి సూర్య ఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సదస్సులో ఏపీసీపీడీసీఎల్ ఎస్ఇ కట్టా వెంకటేశ్వర్లు, ఒంగోలు ఎలక్ట్రికల్ ఇఇ మాకినేని హరిబాబు మఖ్య అతిథులుగా మాట్లాడారు. సూర్య ఘర్ పథకం ఆవశ్యకతను వివరించారు. సందేహాలను నివృత్తి చేశారు. సదస్సుకు డిఆర్‌డిఎ పీడీ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఒంగోలు టౌన్ డిఇఇ కెవి.పాండురంగారావు, ఏఈలు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించండి

డీఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న డీఎస్పీ

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని స్క్రాప్ డీలర్లను ఒంగోలు డి.ఎస్.పి ఆర్.శ్రీనివాసరావు హెచ్చరించారు. దొంగిలించిన వస్తువులను కొనుగోలు చేస్తే చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా ఒంగోలు టు టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు బుధవారం స్క్రాప్ (పాత ఇనుము), పాత వస్తువులు కొనుగోలు చేసే షాపుల యజమానులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణంలోని పలువురు స్క్రాప్ వ్యాపారులు, పాత వస్తువుల దుకాణదారులు హాజరయ్యారు. నేరాల నియంత్రణలో వారి సహకారం కావాలని స్పష్టం చేస్తూ, పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టూటౌన్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధుల సంరక్షణను విస్మరించడం శిక్షార్హం

డిఆర్‌ఒ చినఓబులేసు

మాట్లాడుతున్న డిఆర్‌ఒ చినఓబులేసు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారి పోషణ, సంరక్షణను విస్మరించటం సరికాదని, చట్టప్రకారం కూడా ఇది శిక్షార్హమైన నేరమని జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు తెలిపారు. వికలాంగులు, హిజ్రాలు, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులకు బుధవారం ప్రకాశం భవనంలో జరిగిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. తల్లిదండ్రులు మరియు వయోవద్ధుల పోషణ, సంక్షేమ చట్టం - 2007 మరియు స్టేట్ రూల్స్ 2011పై రీజనల్ రిసోర్స్ శిక్షణ కేంద్రంతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ బిడ్డలు తమ ఆస్తులను తీసుకున్నారు గానీ తమ పోషణను పట్టించుకోవటం లేదని గ్రీవెన్స్ కార్యక్రమంలో సైతం ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సమాజంలో ఇలాంటి ధోరణి సరికాదన్నారు. ఆయా చట్టాలపై జిల్లా అధికారులు అందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాధితులుగా ఉన్న వద్ధులు సహాయం కోసం ఎదురుచూస్తున్నట్లయితే న్యాయపరంగా వారికి ఉన్న అవకాశాలను తెలియ జేయడంతో పాటు వయోవద్ధుల సంక్షేమ శాఖ దష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వికలాంగులు, సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, డిఎంహెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, రీజినల్ రిసోర్స్ శిక్షణ కేంద్రం ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మైక్రోక్రెడిట్ ప్లాన్ అమలుకు కృషి

కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ తమీమ్అన్సారియా

స్వయంసహాయక సంఘాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించే లక్ష్యంతో సూక్ష్మ రుణ ప్రణాళిక (మైక్రో క్రెడిట్ ప్లాన్), ఏసిఎల్‌పి పథకాలు అమలుచేస్తున్నట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, డిఆర్‌డిఎ, వ్యవసాయ, పశు సంవర్ధక, సెరికల్చర్, చేనేత, జౌళి శాఖ, పరిశ్రమలు, ఉద్యాన శాఖ, ఎల్‌డిఎం వంటి శాఖల అధికారులతో సమావేశమై స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించుటకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి..దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో స్వయంసహాయక సంఘాల మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేలా.. స్థిరమైన జీవనోపాధి కల్పించేలా ఏఏ శాఖలలో సబ్సిడీ యూనిట్స్ అమలుచేస్తున్నారో వారికి అవగాహన కల్పించి.. యూనిట్స్‌ను వారికి అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 45,297 స్వయం సహాయక సంఘాలు ఉండగా, 4,46,026 మంది సభ్యులు ఉన్నారని, వీరి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీరిలో గుర్తించబడిన పి4 కుటుంబాలకు ప్రాధ్యానత ఇస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా యూనిట్ల స్థాపనకు పొదుపు సంఘాల సభ్యులలో అవగాహన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో చేపట్టాలన్నారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస రావు, జిల్లా సెరికల్చర్ అధికారి సంజయకుమార్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాసరావు, ఎల్డిఎమ్ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా

ఏఆర్‌టి సెంటర్లు నిర్వహిస్తే కఠినచర్యలు

డిఎంహెచ్‌ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒయాసిస్ హాస్పిటల్‌లో తనిఖీ చేస్తున్న డిఎంహెచ్‌ఒ

నిబంధనలకు విరుద్ధంగా ఏఆర్‌టి, సరోగసి సెంటర్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని ఎ.ఆర్.టి., సరోగసి చట్టంలో రిజిస్టర్ అయిన ఎ.ఆర్.టి. సెంటర్లను డిఎంహెచ్ఒ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ ప్రస్తుత్తం సహాయక పునరుత్పత్తి కేంద్రాలు 11 ఉన్నాయని, ఆరు సరోగసి కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ఒంగోలు నగరంలోని ఒయాసిస్, దుర్గా, బెతూన్ ఎఆర్‌టి సెంటర్లలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హత ఉన్న డాక్టర్స్, పారామెడికల్ సిబ్బంది, నిర్దేశించిన పరికరాలు, కేంద్రాలలో అందుబాటులో ఉన్నదీ, లేనిదీ పరిశీలించామన్నారు. ఎ.ఆర్.టి. సెంటర్‌లో అందించే సేవలు ధరల పట్టికను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ప్రదర్శించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం అన్ని రికార్డులనూ సక్రమంగా అమలుపరచాలని ఆదేశించారు. ఎ.ఆర్.టి., సరోగసి చట్టంలో రిజిస్టర్ అయిన ఎ.ఆర్.టి. సెంటర్లలో రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన డాక్యుమెంట్లను అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏదైనా సిబ్బంది, పరికరాలపై మార్పులు ఉంటే వెంటనే జిల్లా రిజిస్టర్డ్ అథారిటీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారికి తెలియజేయాలని ఆదేశించారు.

'సాంస్కృతిక స్మారక చిహ్నాలు..పునరుద్ధరణ'పై ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గత ఐదు సంవత్సరాలలో దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సాంస్కృతిక స్మారకచిహ్నాల పునరుద్ధరణపై ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ సమాధానమిస్తూ దేశంలో మొత్తంలో భారత పురావస్తు సర్వే సంస్థ పరిధిలో రక్షిత స్మారక చిహ్నాలు, ప్రదేశాలు 3,685 ఉన్నవని, నిర్ణీత సమయాలలో ఈ సంస్థ తనిఖీలు నిర్వహించారన్నారు. స్మారక చిహ్నాలు, ప్రదేశాల ప్రస్తుత పరిస్థితులను తెలుసుకొని, అవసరాన్ని బట్టి వాటి పరిరక్షణకు, నిర్వహణకు చర్యలు తీసుకుంటుందన్నారు ప్రస్తుతానికి అన్ని స్మారక చిహ్నాలు, ప్రదేశాల స్థితి బాగానే వున్నదని తెలిపారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

మానవ అక్రమ రవాణా నిర్మూలనకు

సమన్వయంతో పనిచేయాలి

కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని, మానవ అక్రమ రవాణా నిర్మూలనలో క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన గోడపత్రికను హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ద్వారా ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎం. మురళీకష్ణ, ఎస్కే మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

మానవ అక్రమ రవాణా వ్యవస్థీకత నేరమని, దీనిని నిర్మూలించాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ కార్యదర్శి షేక్ ఇబ్రహీంషరీఫ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి, ప్రొబిషనరీ అధికారి రత్నప్రసాద్ పాల్గొన్నారు.


జగన్‌తో బొట్ల రామారావు, సుబ్బారావు

జగన్‌ను కలిసిన బొట్ల రామారావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ నేత బొట్ల రామారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం సాయంత్రం తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొట్ల రామారావు మాట్లాడుతూ తన పట్ల నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు ఇచ్చినందుకు జగన్‌కు హదయపూర్వక కతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 సెక్షన్ పరిధిలో జెడ్‌పి కాలనీ, శివాజీనగర్, సౌత్ బైపాస్, కొత్త డొంక, మంగమూరు రోడ్డు, పేర్నమిట్ట, ద్వారకానగర్, ఈనాడు ఆఫీసు, సమతానగర్, పీర్లమాన్యం, ప్రతిభ స్కూల్, గాంధీనగర్, ప్రగతి నగర్, మర్రిచెట్టు కాలనీ, చెన్నకేశవమాన్యం, సోనియాగాంధీ నగర్ తదితర ప్రాంతాలలో గురువారంఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డిఈఈ కెవి.పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి.. సహకరించాలని కోరారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపిడిఒ రామకృష్ణ

చెత్తతో బహుళ ప్రయోజనాలు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రతి ఇంటి నుండి వచ్చే వ్యర్థాలతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని డిప్యూటీ ఎంపిడిఒ రామకృష్ణ అన్నారు. పడమర బాపట్ల పంచాయతీ నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. పొడి చెత్త పునర్వినియోగానికి, తడి చెత్త కంపోస్ట్ తయారీకి ఉపయోగించ వచ్చని అన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన చేపట్టిన నేపథ్యంలో చెత్త నుండి కంపోస్టు తయారీ మరింత సులువు అవుతుందని అన్నారు. ప్రతి గృహం నుండి ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పంచాయతీ చెత్త సేకరణ కార్మికులకు అందజేయాలని అన్నారు. తడి చెత్త ద్వారా తయారు చేస్తున్న వర్మీ కంపోస్టును ఆయన పరిశీలించారు. రెండు తొట్టెల్లో తయారవుతున్న వర్మి కంపోస్టు నాలుగు తొట్టెలకు పెంచాలని అన్నారు. చెత్తతో కంపోస్ట్ తయారి విధానాన్ని మరింత సులువుగా తయారు చేసే విధానంపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన తోపాటు పంచాయతీ కార్యాలయ సిబ్బంది, చెత్త నిర్వహణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లు క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి - బాపట్ల

శోభన్ బాబు

బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అనాధికార లే ఔట్లను క్రమబద్ధికరణ చేసుకోవాలని బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్లానింగ్ అధికారి శోభన్ బాబు సూచించారు. లే అవుట్ల క్రమబద్ధీకరణ నిబంధనల ప్రకారం ఈ ఏడాది జూన్ 30లోపు రిజిస్ట్రేషన్ అయిన ఫ్లాట్లు, లే ఔట్లు క్రమబద్ధీకరణకు వర్తిస్తాయని అన్నారు. అనాధికారిక లేఔట్లలో ఒక్క ప్లాటైన అమ్మకం జరిగి ఉండాలని అన్నారు. జూలై 26 నుండి 90 రోజుల్లోగా క్రమబద్ధీకరణ చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా ఎల్ఆర్ఎస్ 2020లో దరఖాస్తు చేయని వారి తోపాటు అనధికారిక లే ఔట్లలో ప్లాట్ ఉన్నవారు, లేఔట్లను అభివృద్ధి చేసిన యజమానులు అర్హులవుతారని అన్నారు. ఎల్ఆర్ఎస్ పోర్టల్ డిటిసిపి, ఏపీ, గవర్నమెంట్. ఇన్/ఎల్ఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత లే అవుట్లు ఓపెన్ స్పేస్ లేకపోతే 50 శాతం రాయితీ తోపాటు, 14 శాతం ఓపెన్ స్పేస్ చార్జీలు చెల్లించాలని అన్నారు. దరఖాస్తు చేయని అనాధికారికార లే ఔట్లలో ప్లాట్లను ఈ ఏడాది అక్టోబరు 24లో దరఖాస్తులు చేయకపోతే సంబంధిత అనధికార లేఔట్లు, ప్లాట్లలో భవిష్యత్తులో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరగదని అన్నారు. క్రమబద్ధీకరణ చేసుకొని లే అవుట్లను, ప్లాట్ల అమ్మకాలు, కొనుగోళ్ళకు వీలు లేకుండా అన్ని సబ్ రిజిస్ట్రా ర్ కార్యాలయాల్లో నిషేధిత భూముల రిజిస్టర్‌లో నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఆగస్టు 2న బాపట్లలో అవగాహన

అనాధికారిక లేఅవుట్ల క్రమబద్ధీకరణ చేసుకోవడానికి బాపట్ల, రేపల్లె మునిసిపల్ పట్టణ ప్రణాళిక సిబ్బంది, బుడా ప్లానింగ్ అధికారులు, సాంకేతిక సిబ్బంది, బుడా పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు ఆగస్టు 2న బాపట్ల పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాయితీపై గడ్డి విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

పాడి పశువులకు కావలసిన గడ్డిని పెంచేందుకు కావలసిన గడ్డి విత్తనాలు ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు ఏరియా పశు వైద్యశాలకు వచ్చాయని ఎడి బ్రహ్మయ్య తెలిపారు. 7వేల కేజీల ఈసిఎస్‌హెచ్ - 24 రకం ఏక వార్షిక పంటగా వుండి మూడు కోతల వరకు వస్తూ అధిక దిగుబడి ఇస్తుందని తెలిపారు. అద్దంకి, బొమ్మనంపాడు గ్రామాలకు సంబంధించిన రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సైబర్ నేరాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- బ్యాంకుల భద్రతా ప్రమాణాలపై బ్యాంకర్లతో సమీక్ష
- బ్యాంకర్ల పటిష్టభద్రతతో నేరాలు నియంత్రణ సాధ్యం
- బ్యాంకర్లతో డిఎస్‌పి మహ్మద్ మొయిన్

బ్యాంకర్లతో మాట్లాడుతున్న డిఎస్‌పి మహ్మద్ మొయిన్

ప్రజాశక్తి - చీరాల

అభివృద్ధి చెందుతున్న సాంకేతికత ఉపయోగించుకుని సైబర్ నేరాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని డిఎస్‌పి మహ్మద్ మొయిన్ అన్నారు. నేరాల నియంత్రణకు బ్యాంకు మేనేజర్లు, బ్యాంకుల్లో భద్రతా నియమాలు సక్రమంగా పాటిస్తే చోరీలు కొంతవరకు అరికట్టవచ్చని అన్నారు. బ్యాంకింగ్ రంగంలో భద్రతా ప్రమాణాలు సక్రమంగా అమలు చేయాలన్న లక్ష్యంతో స్థానిక బాపనమ్మ కళ్యాణ మండపంలో సైబర్ నేరాలు, దొంగతనాల నియంత్రణపై బ్యాంక్ మేనేజర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు నకిలీ ఫోన్లు, ఎస్ఎంఎస్‌లు, ఫిషింగ్ మెయిల్స్ ద్వారా ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం పొందుతున్నారని అన్నారు. వ్యక్తిగత వివరాలు అలా వెళ్లగానే ఖాతాల్లోని నిధులు ఖాళీ చేస్తారని అన్నారు. వీటిని అరికట్టేందుకు బ్యాంకులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకుల్లో సీసీ కెమెరాలు, అలారం, ఎమర్జెన్సీ బటన్ పనిచేసే విధంగా చూసుకోవాలని అన్నారు. కెమేరాలు, అలారం, ఎమర్జెన్సీ బటన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. బ్యాంకుల్లో 24 గంటలు పనిచేసే సిసి కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఖాతాదారులకు అవగాహన కల్పించే ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్‌పై అప్రమత్తత అవసరం అన్నారు. నేరాల నియంత్రణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని బ్యాంకులు, ఇతర సంస్థలు సమర్థవంతంగా సహకరిస్తేనే సమాజాన్ని సురక్షితంగా ఉంచగలమని చెప్పారు. తొలిసారిగా ఇలాంటి సమీక్ష బ్యాంకు మేనేజర్లతో నిర్వహించడం హర్షించతగ్గ విషయమని అన్నారు. ఇలాంటి సమీక్షలు, అవగాహన తరచూ నిర్వహించాలని సూచించారు. సమావేశంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, సీఐలు నాగభూషణం, శేషగిరిరావు, ఎస్ఐలు రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, జనార్దన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఇంకొల్లు : బ్యాంకులతో పాటు ఖాతాదారులకు ఎలాంటి ఆర్థిక మోసాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ రమణయ్య బ్యాంకు అధికారులకు సూచించారు. వివిధ బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లతో స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇటీవల బ్యాంకుల ఆర్థిక లావాదేవీల్లో పెద్ద స్థాయిలో మోసాలు జరగటం తోపాటు రుణాలు తీసుకోకపోయినా ఖాతాలు సృష్టించి తీసుకున్నట్టు నెల్లూరులో రూ.కోట్లలో మోసాలు వెలుగు చూశాయని అన్నారు. గతంలో కొన్ని కోల్డు స్టోరేజీలతో పాటు బ్యాంకుల్లో అధికారులే తమ చేతివాటం చూపించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. రైతులు, ఖాతాదారులను మోసం చేసిన పలు సందర్భాలు ఉన్నాయని అన్నారు. సైబర్ మోసాలు కూడా జరుగు తున్నాయని చెప్పారు. బ్యాంకుల్లో, ఏటీఎంలలో చోరీలు జరుగుతున్నాయని అన్నారు. బ్యాంకుల సంరక్షణతో పాటు ఖాతాదారుల సంరక్షణ ముఖ్యమన్నారు. బ్యాంకు ఆర్థిక లావాదేవీలతో పాటు ఎలాంటి మోసాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఖాతాదారులు మోసపోకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు బ్యాంకర్లు సైబర్ నేరాలపై అలెర్ట్ చేయాలని అన్నారు. బ్యాంకుల్లో సిసి కెమేరాలు అలర్ట్‌గా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇంకొల్లు, ఇడుపులపాడు, సంత రావూరు, కొణికి తదితర గ్రామాల్లోని ఎస్‌బిఐ, యూని యన్ బ్యాంక్, ఎపిజిబి, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిండికేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్ మేనేజర్లు, ఎస్ఐ జి సురేష్ పాల్గొన్నారు.

బ్యాంకర్లతో సమావేశమై మాట్లాడుతున్న సీఐ రమణయ్య

మాదకద్రవ్యాల బారిన పడొద్దు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శివకుమార్

ప్రజాశక్తి - బాపట్ల

మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల బారిన పడి విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని చందోలు ఎస్ఐ ఎం శివకుమార్ విద్యార్థులకు సూచించారు. పిట్టలవానిపాలెం మండలం చందోలు, మంతెనవారిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాల పట్ల బుధవారం అవగాహన కల్పించారు. సైబర్ నేరాల వల్ల కలిగే అనర్థాలు, మహిళల రక్షణకు తీసుకొనే చర్యల పట్ల విద్యార్థినీ, విద్యార్థులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న అనేక మార్పులు తెలుసుకోవాలని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో ఈగల్ క్లబ్స్, శక్తి వారియర్ గ్రూపులు ఏర్పాటు చేసి విద్యార్థులను మరింత జ్ఞానవంతంగా, సురక్షితంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. సైబర్ నేరాలకు గురైతే 1930కి కాల్ చేయాలని అన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే 1972, మహిళల రక్షణ కొరకు శక్తి యాప్ లేదా 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పర్చూరు : యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని ఎస్ఐ జివి చౌదరి తెలిపారు. మండలంలోని నాగులపాలెం గురుకుల బాలికల పాఠశాల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు పాడు చేసుకోవద్దని చెప్పారు. మత్తు పదార్థాలు తీసుకున్న, అక్రమంగా కలిగి ఉన్న, విక్రయిస్తున్న చట్టరీత్యా నేరం అవుతుందని చెప్పారు. విద్యార్థినిలకు బ్యాడ్, గుడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ గోపి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ చౌదరి

చంద్రబాబు మోసాలపై రచ్చబండ

ప్రజాశక్తి - బాపట్ల

చంద్రబాబు ఇచ్చిన హామీలు, చేస్తున్న మోసాలు ప్రజలకు తెలియజేసేందుకే రచ్చబండ నిర్వహిస్తున్నట్లు మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. ముత్తాయపాలెంలో బుధవారం జరిగిన బాబు షఉరిటీ మోసం గ్యారెంటీ రచ్చబండలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో నివేశన స్థలాలు లేని నిరు పేదలకు జగనన్న కాలనీల ద్వారా నివేశన స్థలాలు సమకూర్చామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాల్లో ఒక సెంటు స్థలాన్ని అర్హులైన పేదలకు అందిస్తే బాపట్లలో సెంటున్నర స్థలం అందజేసిన ఘనత తమకే దక్కుతుందని అన్నారు. టిడిపి పాలన చేపట్టి ఏడాదైనా తహశీల్దారు కార్యాలయాల్లో ఇళ్ల స్థలాల కోసం ఇచ్చిన దరఖాస్తులు మాత్రం కుప్పలుగా పేరుకుపోయాయని అన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ కోన రఘుపతి

ఏ ఒక్కరికి నివేసిన స్థలాలు మంజూరు చేసిన దాఖలాలు లేవని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో జరిగిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఎంపీపీ చిన్నిపోతుల హరిబాబు, కొక్కిలిగడ్డ చెంచయ్య పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు

ఐక్యంతోనే రాజకీయ ప్రాధాన్యత

ప్రజాశక్తి - యద్దనపూడి

ఐక్యతతోనే రాజకీయ ప్రాధాన్యత సాధ్యమని మాల మహానాడు నాయకులు అన్నారు. మండలంలోని సూరవరపుపల్లి పరిధిలో జాతీయ రహదారి పక్కన పర్చూరు, చిలకలూరిపేట నియోజకవర్గాల మాల మహానాడు సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి మాల మహానాడు చిలకలూరిపేట నాయకులు కుల్లి పిచ్చియ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షుడు, ప్రకాశం, బాపట్ల జిల్లాల బహుజన నాయకుడు మైలా చిన్న నాగేశ్వరావు, చిలకలూరిపేట నాయకులు రవీంద్ర, లేవీ పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ కృషి అభినందనీయం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులు మెరుగైన విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే సంకల్పంతో రోటరీ క్లబ్ అందిస్తున్న కృషి అభినందనీయమని ఎంఈఓ ఎంసిహెచ్ వస్రాం నాయక్ తెలిపారు. మండలంలోని విజయనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అట్లూరి మేరీ జోన్స్ ఆధ్వర్యంలో నూతనంగా చేరిన 30 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, పాఠశాలకు కుర్చీలు రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు మాదాల సాంబశివరావు, చెరుకూరి నాగేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, కొయ్యలమూడి హనుమంతరావు, చెరుకూరి అంజిబాబు, ఉపాధ్యాయులు దొడ్డా అరుణ కుమారి, గుంటి విజయలక్ష్మి, మల్లికా భాను పాల్గొన్నారు.

జంట హత్యల కేసులో

ప్రధాన నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - సంతమాగులూరు

రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో సంచలనం రేపిన పాతమాగులూరు శివారులో ఈ నెల 23న జరిగిన జంట హత్యల కేసులో కీలక ముద్దాయిలు ఐదుగురిని బొంబాయిలో అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి బుధవారం నరసరావుపేట కోర్టు మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఆవుల సలోమి ఎదుట హాజరు పర్చారు. కేసు పరిశీలించిన ఆమె రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన రియల్టర్లు కె వీరస్వామిరెడ్డి, ఆయన కుమారుడు కెవి ప్రశాంత్‌రెడ్డి ఈనెల 23న నరసరావుపేటలో కిడ్నాప్‌కు గురై పాతమాగులూరు శివారులో ఒక ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వెంచర్‌లో దారుణ హత్యకు గురైన సంగతి విధితమే. ఈ కేసును మృతుల వెంట వచ్చిన న్యాయ వాది ఫిర్యాదు మేరకు నరసరావు పేటలో కిడ్నాప్ కేసు, పాత మాగులూరు విఆర్‌ఓ రాధిక ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేశారు. ఆ తర్వాత బాపట్ల, పల్నాడు జిల్లాల పోలీసు ఉన్నతాధికారులు రెండు కేసులను ఒకే చోట దర్యాప్తు చేయడానికి నిర్ణయించి, సంతమా గులూరులో నమోదైన హత్య కేసును నరసరావుపేట 1వ పట్టణ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్నాడు జిల్లా ఎస్‌పి కంచి శ్రీనివాసరావు, నరసరావుపేట డిఎస్పి కె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. సిఐలు ఎంవి చరణ్, హైమారావు, బి సుబ్బ నాయుడు, పి రామకృష్ణ నేతృత్వంలో ఎస్‌ఐలు హరిబాబు, వంశీకృష్ణ ప్రత్యేక బృందాలుగా బొంబాయి వెళ్లి మూడు రోజుల వ్యవధిలోనె ప్రధాన నిందితులైన సంతమాగులూరుకు చెందిన బాదం మాధవరెడ్డి, గడ్డం రఘురాంరెడ్డి, గడ్డం నాగిరెడ్డి, గడ్డం గోపిరెడ్డి, గడ్డం ఇంద్రసేనారెడ్డిని ఈనెల 27న అదుపులోకి తీసుకుని నరసరావుపేట తీసుకొచ్చారు. ఈ కేసులో పోలీసులు ఇప్పటివరకు 13 మందిని నిందితులుగా పేర్కొన్నారు. హత్యలు జరిగిన రోజే గడ్డం అనిల్ కుమార్‌రెడ్డిని అరెస్టు చేశారు. ఆరుగురు నిందితులను మూడు రోజుల వ్యవది లోనే అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

రహదారి వెంట అక్రమంగా నిర్మిస్తున్న కట్టడం

యథేచ్ఛగా అక్రమ కట్టడాల నిర్మాణం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పెరుగుతున్న జనాభా, వాహన రద్దీకి అనుగుణంగా రహదారులు విస్తరించాల్సి ఉండగా అందుకు భిన్నంగా ప్రస్తుతం రహదారి వెంట ఉన్న ప్రభుత్వ స్థలాలు యధేచ్ఛగా ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. రహదారుల విస్తరణ కోసం అవసరమైన స్థలంలో ఆక్రమంగా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణ ఉన్నాయి. భట్టిప్రోలు నుండి వెల్లటూరు రహదారిలో తహశీల్దారు, ఎంపిడిఒ, ఎంఇఒ తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. మండలంలోని వివిధ గ్రామాల నుండి నిత్యం ప్రజలు కార్యాలయాలకు వచ్చి వెళుతూ ఉంటారు. రహదారి వెంట వాహనాలు నిలుపుకోవడానికి ఉన్న స్థలాలను పక్కనున్న కొందరు ఆక్రమించుకొని ప్రజలకు సౌకర్యం కలిగిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూటవేత దూరంలోనే రహదారి వెంట ఉన్న ఖాళీ స్థలాన్ని పూర్తిగా ఆక్రమించి కట్టడం నిర్మిస్తుండటంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వెల్లటూరు నుండి భట్టిప్రోలు వరకు ఉన్న రహదారి ఇరువైపులా ఆక్రమణలు తొలగించి రహదారిని విస్తరించాలని భావిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అందుకు ప్రభుత్వం నుండి అనుమతులు రెండు నెలల క్రితం సంబంధిత కార్యాలయాలకు అందాయి. ఓ పక్క అధికారులు రహదారి విస్తరణ కోసం ఉన్న ఆక్రమణలు తొలగించాలని భావిస్తుండగా మరోపక్క యదేచ్ఛగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. దీనిపట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి రహదారి వెంట అక్రమ కట్టడాలపై కొరడా దులిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్రమణలు తొలగించి రహదారి విస్తరణకు చర్యలు చేపట్టాలని కోరుతన్నారు. విషయంపై ఆర్ అండ్ బి అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

బధిర విద్యార్థులకు రక్షణ

ప్రజాశక్తి - బాపట్ల

మూగ చెవిటి వైకల్యం గల బధిర విద్యార్థులు, పిల్లల భద్రతకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రత్యేక రక్షణ చర్యలను చేపడుతున్నట్లు వెదుళ్ళపల్లి ఎస్ఐ భాగ్యరాజ్ అన్నారు. స్థానిక బధిరుల ఆశ్రమ పాఠశాల్లో విద్యార్థుల అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బధిర బాలికా విద్యార్థులు మంచి స్పర్శ, చెడు స్పర్శపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్త్రీ భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ ఎలా ఉపయోగించాలో వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేసి రక్షణ పొందవచ్చని అన్నారు. ఇటీవల ఈ నెంబరుకు ఫోన్ ద్వారా సమాచారంతో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడబోతున్న తల్లి, ఇద్దరు పిల్లల్ని రక్షించగలిగామని గుర్తు చేశారు. వినికిడి శక్తి లేక మాట్లాడ లేని లోపమున్న విద్యార్థుల కోసం ప్రత్యేక సంకేత భాష దృశ్య పాఠాలు ఈ యాప్ కోసం రూపొందించినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ రజియా, పిఎస్ఐ స్రవంతి పాల్గొన్నారు.

రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి: ఏవో

రైతులతో మాట్లాడుతున్న ఇంకొల్లు ఎఒ మేరమ్మ

ప్రజాశక్తి - ఇంకొల్లు

రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు డీలర్ల వద్ద రసీదులు తప్పనిసరిగా పొందాలని ఎఒ మేరెమ్మ అన్నారు. మండలంలోని కొణికి, భీమవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడారు. రైతులు తమ పొగాకును 20లోపు తేమ శాతం ఉండేలా చూసుకుని చెక్కులు కట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలని చెప్పారు. గ్రేడ్స్ వారీగా పొగాకు చెక్కులు కట్టుకొని తెసుకెళ్లాలని అన్నారు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ మొదలవుతుందని, విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా విత్తన డీలర్ వద్ద బిల్లు తీసుకోవాలని తెలిపారు. రైతులు పొగాకుకు బదులుగా జొన్న, మొక్కజొన్న సాగు చేసుకోవాలని సూచించారు. పొగాకు రైతులు ఉదయం 8గంటలకల్లా తమకు కేటాయించిన కొనుగోలు కేంద్రాలకు పొగాకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఎవరైనా ఈ ఏడాది పొగాకు సాగు చేస్తే దానిని దుక్కిలో చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విఎఎ పి భరత్, జమీమా పాల్గొనరు.

అమర్తలూరు : మండలంలోని ప్యాపర్రు, బోడపాడులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారిణి సరళ రైతులతో మాట్లాడారు. నారుమడి, వెద పెట్టిన పొలాల్లో అన్నబేది, నిమ్మ ఉప్పు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ ఎం హేమంత్ భారత్ కుమార్, బోడపాడు పిఎసిఎస్ సభ్యులు అచ్చన వెంకటేశ్వరరావు, ఎఇఒ బి మణికంఠ, విఎఎ ఎ శ్రీమణి పూజ్య, ఎంపిఇఒ లక్ష్మి పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని దోనేపూడిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రేపల్లె ఎడిఎ ఏ లక్ష్మి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం ఉష, ఎఒ వి నరేంద్రబాబు మాట్లాడారు. రైతులు విధిగా ఈ పంట నమోదు చేసుకోవాలని చెప్పారు. మట్టి నమూనా పరీక్షల ఆధారంగా ఎరువులు, పురుగు మందులు వాడుకోవాలని చెప్పారు. భూమి బలంగా ఉండాలంటే కార్బన్ శాతం 6.5 నుండి 7. 5 వరకు ఉండాలని చెప్పారు. క్రాఫ్ ఇన్సూరెన్స్ తోపాటు కౌలు గుర్తింపు కార్డులు తీసుకోవాలని చెప్పారు. ఆగస్టు 15లోపు పంటల భీమా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ ప్రభాకరరావు, బిఎన్ వంశీ, లావణ్య పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అమృతలూరు ఎఒ

కొల్లూరులో మాట్లాడుతున్న రేపల్లె ఎడిఎ ఎ లక్ష్మి

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రకాశం బ్యారేజ్ నుండి కృష్ణా నదికి విడుదల చేసిన వరద నీటి పట్ల లక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని తహశీల్దారు మేక శ్రీనివాసరావు సూచించారు. స్థానిక తహశీల్దార్రు కార్యాలయంలో బుధవారం రాత్రి వరద నీటిపై సమీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు మండలం చింతమోటు, పెదలంక, పెసర్లంక పంచాయతీల తోపాటు ఓలేరు, పల్లిపాలెం వరద ప్రవాహానికి నీట మునుగుతూ ఉంటుందని, గతేడాది ఎదురైన అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో అధికారులు తగిన ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుండి 3.5లక్షల క్యూసెక్కులపైగా వరద నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ నీరు మరింత పెరిగే అవకాశం ఉన్నందున లంక గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

విఆర్ఒలతో సమీక్షిస్తున్న తహశీల్దారు శ్రీనివాసరావు

ముందస్తుగా గ్రామాల్లో టామ్ టామ్ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. నాగార్జునసాగర్ నుండి వరద నీరు పూర్తిస్థాయిలో విడుదల చేసినందున ఆ నీరు కూడా దిగువకు మరి కొద్ది రోజుల్లో రానున్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయక శిబిరాలు సిద్ధం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, డిప్యూటీ తహశీల్దారు శాంత లక్ష్మి పాల్గొన్నారు.

హాస్టల్ సందర్శించిన వైసిపి విద్యార్థి విభాగం నాయకులు

హాస్టల్‌లో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఎస్టీ గురుకుల బాలుర హాస్టల్ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం రవికుమార్ కోరారు. హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సౌకర్యాలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు స్నానాలకు సరైన సౌకర్యం లేదని, పరిశుభ్రమైన వాతావరణం లేదని చెప్పారు. ప్రైవేటు భవనంలో ఇరుకు గదుల్లో విద్యార్థులకు వసతి కల్పించడంతో పాటు పాఠశాల కూడా నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని చెప్పారు. వర్షాకాలంలో బిల్డింగ్ ప్రక్కన వర్షపు నీరు నిలిచి దుర్గంధం వస్తుందని అన్నారు. దోమలకు ఆవాసంగా మారిందని అన్నారు. పాములు తిరుగుతున్నాయని అన్నారు. పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు చెప్పారు. తక్షణమే విద్యార్థులకు ప్రభుత్వ భవనం నిర్మాణం చేసి హాస్టల్‌ను సొంతభవనంకు మార్చాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మధుసూదనరెడ్డి సూచనలతో హాస్టల్ సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరి చందు, బిల్లా అశోక్ కుమార్, అరుణ్ పవర్, దాసు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న పండ్ల వ్యాపారి ఖాజావలి

రోటరీ ఆధ్వర్యంలో రక్త దానం

ప్రజాశక్తి - అద్దంకి

రక్తహీనతతో బాధపడుతున్న సింగరకొండకు చెందిన మల్లవరపు భవాని (20)కి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించారు. భవాని కుటుంబ సభ్యులు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ చుండూరి మురళీ సుధాకరరావును సంప్రదించగా స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద పండ్ల వ్యాపారి షేక్ ఖాజావలి (52) ను ప్రోత్సాహించి రక్తదానం చేయించారు. ఆయన ప్రోత్సాహంతో 455వ రక్త దానమని చెప్పారు. రోటరీ మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య రక్త దాత ఖాజావలిని, మురళీ సుధాకరరావును అభినందించారు.

జల దీక్ష ఏర్పాట్లు పరిశీలిస్తున్న అశోక్ బాబు

జలదీక్షకు కర్రల వంతెన ఏర్పాటు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈనెల 31న భట్టిప్రోలులోని అద్దేపల్లి వద్ద కనగాల అప్లోయేట్ మురుగు కాలువపై వైసిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న జల దీక్షకు ఏర్పాట్లను వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు బుధవారం పరిశీలించారు. అద్దేపల్లిలోని జగనన్న కాలని వద్ద భట్టిప్రోలు, గంగోలు డ్రెయిన్ మురికి కాలువలో తూటికాడ, గుర్రపు డెక్క తొలగించాలని అధికారులను కోరుతూ 'రైతుల కోసం జలదీక్ష' చేయనున్నట్లు తెలిపారు. వెదురు బొంగులతో వంతెన లాగా దీక్ష చేయటానికి అనుకూలంగా ఏర్పాటు చేశారు. రైతులు, వైసిపి కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

బ్లాక్‌బర్లీ పొగాకు కొనుగోలులో

నాణ్యతా ప్రమాణాలను పాటించాలి..

వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ సునీత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బ్లాక్‌బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఏపీ ఎస్‌డబ్ల్యూసి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ సునీత స్పష్టం చేశారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆమెకు బాపట్లలో అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్‌ఓ జి గంగాధర్ గౌడ్ ఎండీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి.. అభినందనలు తెలిపారు. బాపట్ల, చీరాల, పర్చూరు మండలాలలో బుధవారం ఆమె విస్తృతంగా పర్యటించారు. బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డు లోని గోదామును ఆమె పరిశీలించారు. చీరాల మార్కెట్ యార్డు గోదాము, కొనుగోలు కేంద్రం, పర్చూరు మండలంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రం, మార్కెట్ యార్డు గోదాము, ఎస్ డబ్ల్యూ సి గోదాములను ఆమె పరిశీలించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలు, గోదాములలో నిల్వ చేసిన పొగాకును ఎండి పరిశీలించారు. ఆమె వెంట మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్‌బాబు ఉన్నారు.

గోదామును పరిశీలిస్తున్న ఎండీ సునీత

గిట్టుబాటు ధర కోసం

నేడు పొగాకు రైతుల ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వర్జీనియా పొగాకు లోగ్రేడ్ క్వింటా రూ.20 వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని, దీనికోసం ప్రభుత్వం రంగ సంస్థలచే కొనుగోలు చేయించేలా ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జులై 31న ఒంగోలు ఆర్‌ఎం ఆఫీస్ వద్ద ధర్నా జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జయంతిబాబు, పమిడి వెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం వర్జీనియా పొగాకు రైతులు తీవ్ర ఒడిదుడుకులకు గురవుతున్నారన్నారు. వాతావరణం అనుకూలించకపోవడంతో పొగాకు తక్కువ దిగుబడి వచ్చిందని, అయినా లోగ్రేడ్ ఎక్కువగా రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మార్కెట్‌లో లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు బేళ్లు వెనక్కి తీసుకెళ్లే పరిస్థితి ఏర్పడినట్లు చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.1000 కోట్లు కేటాయించి, ప్రభుత్వ రంగ సంస్థల చేత కొనుగోలు చేయించాలని ఆయన పేర్కొన్నారు. గురువారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

2న ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి సంబంధించి ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఆగస్టు 2న జిల్లాస్థాయిలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా ఫ్యాప్టో పిలుపునిచ్చింది. బుధవారం సాయంత్రం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఫ్యాప్టో చైర్మన్ కె. ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను విముక్తులను చేయాలని, బోధన వ్యవస్థకు ఆటంకం కలిగించే యాప్‌లను పూర్తిగా రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలన్న డిమాండ్లు ఉంచారు. పీఆర్‌సీ కమిషన్ లోపు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, మొత్తం 18 డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయుల్లోనుంచే ఎంఇఒ-1 పోస్టుల భర్తీకి తీసుకున్న జీవోను ఫ్యాప్టో తీవ్రంగా వ్యతిరేకించింది. జడ్పీ, గవర్నమెంట్ మేనేజ్మెంట్లలో సంయుక్త సీనియారిటీ ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ ఆగస్టు 2న నిర్వహించే ధర్నాకు ప్రతి హై స్కూల్, ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి కనీసం 50 శాతం ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాల్గొనాలని నేతలు పిలుపునిచ్చారు. సమావేశంలో ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల నాయకులు సెక్రటరీ జనరల్ ఎస్‌కే ఎండి రఫీ, హెచ్‌ఎఫ్ అసోసియేషన్ నాయకులు వై. వెంకట్రావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ షేక్ అబ్దుల్ హై, డి. శ్రీనివాసులు (ఎపిటిఎఫ్ -257), బి. వెంకట్రావు, చల్లా శ్రీనివాసులు, డి. వీరాంజనేయులు, ఎస్. రవి, పి. వెంకట్రావు, పి. సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

లోగ్రేడ్‌ను కొనేవారేరీ.?

- తిరస్కరిస్తున్న వ్యాపారులు
- ముదురుతున్న పొగాకు సంక్షోభం
- ఆందోళన బాటలో రైతులు

ప్రజాశక్తి-పొదిలి

పొగాకు సంక్షోభం రోజురోజుకూ ముదురుతోంది. దీంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. పొదిలి పొగాకు వేలం కేంద్రం పరిధిలో సుమారు 13 మండలాల్లో 4.390 రైతులు అధికారికంగా 8,534 హెక్టార్లలో పొగాకు సాగు చేస్తున్నారు. గత ఏడాది ధరలు ఆశాజనకంగా ఉండటంలో ఈ ఏడాది పంట విస్తీర్ణం పెరిగింది. సుమారు 2500 హెక్టార్లలో అదనంగా సాగు చేశారు. సరాసరిన ఎకరాకు లక్ష నుంచి లక్షన్నర రూపాయల వరకు ఖర్చు చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఎక్కువ పంట లోగ్రేడ్‌గా వచ్చింది. రైతులు అధికంగా ఉత్పత్తి చేశారన్న సాకుతో వ్యాపారులు పొగాకు కొనుగోలు చేయడం లేదు. గతంలో కరోనా సమయంలో విదేశాలకు ఎగుమతి లేక ఇదే పరిస్థితి ఏర్పడింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసి మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసి రైతులను ఆదుకుంది. రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తామంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పొగాకు కొనుగోలులో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. షెడ్యూల్ ప్రకారం పొగాకు బేళ్ళను అమ్ముకునేందుకు రైతులు వేలం కేంద్రానికి తీసుకొస్తున్నారు. వ్యాపారాలు తిరస్కరించడం, తిరిగి ఇంటికి తీసుకెళ్లడం ప్రతిరోజు రైతులకు నిత్యకత్యంగా మారింది. గ్రేడ్ అమ్మకాలు నిలిచిపోవడం.. అప్పులు పెరుగుతూ ఉండడంతో రైతుల భవిష్యత్తు ఆందోళనగా మారింది. రైతులు తెచ్చిన లోగ్రేడ్ బేళ్లను వ్యాపారులు తిరస్కరిస్తున్నారు. దీంతో వాటిని ఎలా అమ్మాలో అర్థం కాక అన్నదాతలు లబోదిబోమంటున్నారు. గత మార్చి 10న పొగాకు వేలం ప్రారంభించారు. ఏప్రిల్ 9 నాటికి వ్యాపారులు 7,994 బేళ్లు కొనుగోలు చేశారు. మే 22 నాటికి 25,886 వేలు అమ్మకాలు జరగ్గా అదే రోజు 689కి గాను 374 మాత్రమే కొనుగోలు చేశారు. పొగాకు రైతుల సమస్యలు తెలుసుకొనేందుకు గత నెల 12న వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇటీవల పొదిలి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు. జగన్ వస్తున్నాడని తెలిసి అధికార పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు వ్యాపారులతో మాట్లాడి పొగాకు కొనుగోలు పెరిగేలా చూశారు. అయితే జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిపోయిన మరుసటి రోజు నుంచే పొగాకు కొనుగోలు మందగించింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి మార్క్‌ఫెడ్ ద్వారా వర్జీనియా పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

వేలంలో పాల్గొన్న రైతులు

మాయమాటలు చెబుతున్నారు..

ఎస్.చంద్రశేఖర్, పొగాకు రైతు, రాజుపాలెం

పొగాకుకు గిట్టుబాటు ధర విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు రైతులకు మాయమాటలు చెబుతున్నారు. ప్రభుత్వం వర్జీనియా పొగాకు రైతులను పట్టించుకోవడం దుర్మార్గం. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి.. కొనుగోలు చేయాలి. రూ.200 కోట్లు విడుదల చేసి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించాలి.

లోగ్రేడ్ కొనకపోతే అప్పులే..

రవికుమార్, పొగాకు రైతు, మాదిరెడ్డిపాలెం

లోగ్రేడ్ కొనుగోలు చేయకపోతే అప్పులే మిగులుతాయి. ఈ ఏడాది వాతావరణ పరిస్థితి అనుకూలంగా లేక పండించిన పంటలో అధికంగా లోగ్రేడ్ వచ్చింది. లోగ్రేడ్ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యం.

అప్పు తీరేదెలా.?

కొమర నరసింహులు, పొగాకు రైతు, పెదారికట్ల

నేను పది ఎకరాల్లో పొగాకు వేశా.. రెండు సార్లు వర్షం పడి పంట నాశనమైంది. మరలా నాటా.. రూ.10 లక్షల వరకు పెట్టుబడి ఖర్చు అయ్యింది. లో గ్రేడ్ మిగిలిపోతుంటే ఏం చేయాలో అర్థం కావడం లేదు. ఇలా అయితే మా అప్పులు ఎలా తీరుతాయో అర్థం కావడం లేదు.

రైతులను ఆదుకోని ప్రభుత్వాలు ఎందుకు.?



రైతు సుబ్బారెడ్డి

అప్పులు చేసి.. అవస్థలు పడుతూ పొగాకు సాగు చేస్తున్నాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సిద్ధం కాకపోతే ప్రభుత్వం ఎందుకు? రైతు సంక్షేమం పేరు చెప్పి అందరూ నాటకాలు ఆడుతున్నారు. గిట్టుబాటు ధరలు ఇవ్వలేని ప్రభుత్వాలు ఎందుకు.?